క్లుప్తంగా

ఎమ్మెల్యే వాసుబాబుకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే వాసుబాబుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి హేమ

ఉంగుటూరు: మణిపూర్ నుంచి స్వరాష్ట్రానికి తీసుకువచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు నారాయణ పురానికి చెందిన విద్యార్థి మతుకుమిల్లి హేమ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం చేబ్రోలు గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న వాసు బాబును నారాయణపురం గ్రామ వైసీపీ నాయకులతో కలిసి హేమ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఇప్పటి వరకూ హేమ చదువు నిమిత్తం మణిపూర్‌లో ఉంది. మణిపూర్‌లో తలెత్తిన గొడవల నేపథ్యంలో అక్కడ ఇబ్బం దులు పడుతున్న రాష్ట్ర విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విమానంలో హైదరాబా దుకు అక్కడి నుంచి ప్రత్యేక బస్సుల్లో స్వగ్రామాలకు ఇటీవల చేర్చారు. నియోజకవ ర్గానికి చెందిన విద్యార్థులు స్వగ్రామాలకు చేర డానికి ఎమ్మెల్యే వాసుబాబు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బందారు నాగరాజు, పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు, ఆ గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో ట్రాఫిక్ రద్దీ



ఉంగుటూరు వంతెన వద్ద మంగళవారం ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

ఉంగుటూరు: స్థానిక వంతెన వద్ద తరచూ ట్రాఫిక్ ఇక్కట్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా రు. ఉంగుటూరు వద్ద జాతీయ రహదారిపై టోలు ప్లాజా ఉంది. ఆటో వాలాలు టోల్ చెల్లించకుండా తప్పించుకునేం దుకు ఉంగుటూరు వంతెన మీదుగా ఊళ్లోకి వచ్చి కాలువగట్టు మీదుగా నాచుగుంట వం తెన దాటుకుని జాతీయరహదారిపైకి వెళుతు న్నారు. దాంతో వారికి రూ.200 నుంచి రూ.300 కలిసి వస్తోంది. గ్రామంలో రహదార్లు ధ్వంసమవుతున్నా యి. వాహనాల రాక పోకలవల్ల లేచిన దుమ్ము, ధూళితో కాలువ గుట్టు పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వంతన వద్ద ఇరుకువంతెన కావడంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇటీవల కలెక్టరు ప్రసన్న వెంకటేష్ నారాయణ పురంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్పందనలో గ్రామానికి చెందిన తాడి మేరి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సమస్య పరిష్కరిం చమని ఇంజనీరింగ్ అధికార్లను కలెక్టర్ ఆదేశిం చినా స్పందన కరువయ్యింది. రోజు రోజుకీ సమస్య జటిలమవుతోందని ఉంగుటూరు గ్రామస్తులు వాపోతున్నారు.

నూకాలమ్మ ఆలయ వార్షికోత్సవానికి ఏర్పాట్లు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకా లమ్మ అమ్మవారి ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయి నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారా యణ (పండు) తెలిపారు. మంగళవారం ఆల యంలో పూజలు అనంతరం వారు విలే కరులతో మాట్లాడారు. ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించను న్నట్లు తెలిపారు. 17వ తేదీ బుధవారం ఆల యంలో గణపతిపూజతో కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. అమ్మవారి వస్త్రా లంకరణ, పుష్పాలంకరణ, ప్రసాద వితరణకు పరిమి వెంకట్రావు, శ్రీలక్ష్మి దంపతులు రూ. 10,116 విరాళంగా అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అమ్మవారి చిత్ర పటంతో సత్కరించారు.

ప్రజా వ్యతిరేక విధానాలు తగవు

కొయ్యలగూడెం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలందరినీ మోసం చేసిం దని, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో సీపీఐ పార్టీ కార్యాలయ వద్ద మంగళవారం మండల కౌన్సిల్ సమావేశాన్ని మండల కార్య దర్శి జమ్మి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృ ష్ణ చైతన్య మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవ లంబిస్తోందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేయడం దారుణమని అన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కుకునూరు: రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త తీవ్రంగా గాయపడిన ఘటన మంగళ వారం జరిగింది. కుటుంబ సభ్యుల సమా చారం మేరకు కుకునూరుకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త శ్రీను గౌడ్ అశ్వారావుపేట నుంచి తన వాహనంలో కుకునూరుకు వస్తుండగా, నందిపాడు వద్ద గోతిని తప్పించే క్రమంలో వాహనాన్ని చెట్టుకు ఢీకొట్టి తీవ్ర గాయాలపా లయ్యాడు. శ్రీనును 108 వాహనంలో కుకు నూరు తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం భద్రా చలం తరలించారు.

సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

- ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి
- గ్రామాల్లో అందుబాటులోకి ప్రభుత్వ సేవలు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



చేబ్రోలులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం ఉం గుటూరు మండలం చేబ్రోలులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వాసుబాబు 154వరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు అభి వృద్ధి, సంక్షేమ పథకాలకు వెచ్చించిందని అన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలతో గ్రామాల్లో స్వరూపాలు మారాయని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉద్యోగుల సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సచివాలయ భవనాలు, వెల్‌నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలతో పాటు, డ్రైనేజీలు, సీసీ రహదార్లు నిర్మాణాలతో గ్రామాలు కొత్తరూపు సంతరించుకున్నాయని తెలి పారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని వాసు బాబు కోరారు. సంక్షేమ పథకాలు అమలుతో గ్రామాల్లోని మధ్య తరగతి, పేదలకు ఆర్థిక స్వావ లంబన లభించిందని అన్నారు. సీఎం జగన్ పాల నలో ఆర్థిక అసమానతలు రాష్ట్రంలో తొలగిపోతాయ న్నారు. విద్యకోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి పనిచేస్తోందన్నారు. నాడు– నేడుతో పాఠశాలలు రూపురేఖలు మారాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనతోపాటు, ఉచితం గా విద్యాసామగ్రి ప్రతి విద్యార్థికి అందజేస్తున్నట్టు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా సీఎం జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చిన గొప్ప పరిపాల నదక్షుడు అని అన్నారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయ లక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు, సర్పం చులు చాంబర్ అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూ ర్తి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, నాయకుడు ఆకుల రాజ, చేబ్రోలు ఎంపీటీసీలు రాయిలక్ష్మి, మనసాల నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

నేడు చేబ్రోలులో గడపగడపకు మన ప్రభుత్వం

ఉంగుటూరు: చేబ్రోలులో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తామని ఉంగుటూరు మం డల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మరడ మంగరావు తెలి పారు. మధ్యాహ్నం 4 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటా రని, పార్టీ నాయకులు , ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొనాలని మంగరావు కోరారు.

యాప్‌ల నిర్వహణపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలి

దెందులూరు: అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు ఆధార్ల అప్‌డేట్, యాప్‌ల నిర్వహణపై అత్యంత శ్రద్ధ తీసు కోవాలని ఐసీడీఎస్ భీమడోలు ప్రాజెక్టు ఆఫీసర్ కే. విజయలక్ష్మి అన్నారు. మంగళవారం దెందులూరు బాలసదనంలో సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వ ర్యంలో దెదెందులూరు సెక్టార్ పరిధిలో79 అంగన్ వాడీ కేంద్రాల టీచర్లకు ప్రాజెక్ట్ మీట్ నిర్వహిం చారు. కేంద్రానికి సంబంధించి రికార్డుల నిర్వహణ, అంగన్‌వాడీ కేంద్రాల ప్రణాళిక, యాప్‌లు, ఆధా ర్‌లు, ఇతర విషయాలపై క్షుణ్ణంగా సీడీపీఓ, సూప ర్‌వైజర్ అవగాహన కల్పించారు. ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి పాల్గొన్నారు.

20న సాయి మందిర్ వార్షికోత్సవం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక మోతేవారి తోటలోని సాయిమందిర్ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 20న నిర్వహించనున్నట్టు మందిర కమిటీ ప్రతినిధి పెదపాటి రామకృష్ణ తెలిపారు. ఉదయం 6 గంటలకు శ్రీ సాయినాథునికి అభిషే కాలు, హోమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



గోపన్నపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది



గణపవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

దెందులూరు: డెంగీ వ్యాధి దోమ పగటిపూట మాత్రమే కుడుతుందని, డెంగీకి నివారణే ముఖ్య మని గోపన్నపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిని రోజా లలిత అన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఫ్లెక్సీలు చేతపట్టి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైద్యాధికారి మాట్లాడుతూ డెంగీ సోకిన వ్యక్తి ఎక్కువ ద్రవ పదార్థాలు తీసుకోవాలన్నారు. కొబ్బరి బొండాలు, ఖాళీ ప్లాస్టిక్ టీ కప్పులు, ఉపయోగం లేని వాహనాలు, టైర్లల్లో ఈ దోమ గుడ్లు పెడుతుం దన్నారు. వైద్యశాఖ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహిస్తున్నామని, ఆరోగ్య శాఖ సలహాలు, సూచ నలు పాటించాలని వ్యాధికి దూరంగా ఉం డాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ నాగ రాజు, వైద్య సిబ్బంది ఉన్నారు.

దోమల నివారణ పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గణపవరం: దోమల నివారణ, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని, ప్రస్తుతం వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గణపవరం పీహె చ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు పరిశుభ్రత, అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. డెంగీతో పాటు అనేక రకాల అంటువ్యాధులకు మూలం అపరిశుభ్రత, దోమలేనని, దోమల నిర్మూలనతో అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అవ గాహన కల్పించారు. గణపవరం పీహెచ్‌సీ పరి ధిలోని గణపవరం, సరిపల్లెలో డెంగీ వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, దోమల వ్యాప్తి, నివారణ, ఫ్రైడే డ్రైడేగా పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఇంటింటికీ తిరిగి జ్వరాలపై సర్వే నిర్వహించారు. సీహెచ్‌వో జాలాది విల్సన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిప్పర పీహెచ్‌సీలో..

గణపవరం మండలం పిప్పర పీహెచ్‌సీ పరిధిలో మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవం సందర్భం గా అవగాహన ప్రదర్శన నిర్వహించారు. వైఎస్‌ఆర్ టీఎఫ్ నాయకుడు కాకర శ్యాం మాట్లాడుతూ దోమలను నిర్మూలించడం ద్వారా చాలావరకూ అం టు వ్యాధులు దరిచేరకుండా మన ఆరోగ్యం కాపా డుకోవచ్చునన్నారు. వైద్యాధికారి కె.ప్రియాంక ఆధ్వ ర్యంలో గ్రామంలో డెంగీ వ్యాధి లక్షణాలు, నివార ణపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఐఎస్ రాజు, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం



హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: దేవునిపై విశ్వాసం, నిరంతర పూజ లతో సర్వం సాధ్యపడుతుందని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మం గళవారం శ్రీరామవరం గ్రామంలో కామిరెడ్డి బాలు నివాసంలో హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం జరిగింది. తొలుత ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చాలీసా పారాయణంలో పాల్గొ న్నారు. స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, విజిలెన్స్ అడ్వజరీ బోర్డు సభ్యులు కత్తుల రవి, నాయకులు అక్కినేని శ్రీనివాసరావు, కామిరెడ్డి ప్రతాప్, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్న సమారాధన

ఉంగుటూరు: ఆంజనేయస్వామి జయంతి సం దర్భంగా మంగళవారం ఆయా ఆలయాల వద్ద అన్న సమారాధన నిర్వహించారు. ఉంగుటూరు పడమర కాలువగట్టుపై ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ వానపల్లి ప్రసాదు, సభ్యులు పర్యవేక్షించారు. జాతీయ రహదారిని ఆనుకుని చేబ్రోలు–కైకరం మధ్య కాలువ గట్టుపై ఉన్న ఆం జనేయస్వామి ఆలయం వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ పర్యవేక్షులు మంత్రాల సుబ్బారాయుడు పర్యవేక్షించారు.

వేసవి విజ్ఞాన శిబిరాలకు అనూహ్య స్పందన



భీమడోలు శాఖా గ్రంథాలయంలో చిన్నారులకు సూచనలందిస్తున్న జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్ బాబు

భీమడోలు: జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ఆహ్లాదకర వాతావరణంలో సాగుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి ఎం.శేఖర్‌బాబు అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తర గతులను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసారు. రికార్డులను, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. బాల బాలికలు 41 మంది హాజరు కావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసారు. వేసవి శిక్షణ తర గతుల నిర్వహణ తీరును పరిశీలించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు, మం డల మానవత చైర్‌పర్సన్ గుల్ల నూకరాజు పాల్గొ న్నారు. జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్ బాబు మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా 68 గ్రంథాలయాల్లో ప్రతి రోజు వేసవి శిక్షణ తరగతుల్లో 2,500 మంది చిన్నా రులు హాజరై సృజనాత్మకతను పెంపొందించే వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దాతలు గ్రంథాలయాల్లో వసతుల కల్ప నకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు సత్యేంద్ర, మండే సుధాకర్, యోగా ట్రైనర్ భావనా రుషిని అభినందించారు. మండల చైర్మన్ గుల్ల నూకరాజు మనువరాలు అనుష్క అందించిన రూ.5వేల ఆర్థిక సాయంతో క్రీడా పరికరాలను గ్రం థాలయానికి అందించడం అభినందనీయ మన్నారు. తొలుత సత్యం ఫౌండేషన్ అధినేత బాల నాగు విజయసారథిని మర్యాదపూర్వకంగా కార్యదర్శి కలిసి గ్రంథాలయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని ఆయన కోరారు. మం డల చైర్మన్ గుల్ల నూకరాజు మాట్లాడుతూ భీమ డోలు గ్రంథాలయంలో వేసవి శిక్షణ చిన్నారులు సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు దోహద పడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య లక్ష్య సాధనపై సమీక్ష



చేబ్రోలు పీహెచ్‌సీలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డీఎల్‌డీవో రమణ

ఉంగుటూరు: అందరికీ ఆరోగ్యం అధించేందుకు నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో 3వ లక్ష్యం సాధించేందుకు గ్రామస్థాయి టాస్క్‌ఫోర్స్ పది హేను రోజులకోసారి సమీక్షించాలని సచివాల యాల శాఖ జిల్లా నోడల్ అధికారి, మండల ప్రత్యేక అధికారి జి రమణ ఆదేశించారు. ఆ శాఖ సామాజిక ప్రవర్తన మార్పు, సమాచార విభాగం ఆధ్వర్యంలో మంగళవారం చేబ్రోలు పీహెచ్‌సీలో గ్రామ టాస్క్ ఫోర్సు కమిటీలపై అవహగాహన సమావేశం నిర్వ హించారు. మెడికల్ ఆఫీసరు కె. ఎస్ శర్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా నోడల్ అధికారి రమణ మాట్లాడుతూ 17 సుస్థిర సాధన కోసం గ్రామ సామాజిక ఆరోగ్య అధికారి టీము లీడరుగా ఐదుగురు సభ్యులతో ఈ టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేశారన్నారు. ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు బాధ్యత తో పనిచేయాలని రమణ సూచించారు. అంగన్ వాడీ కార్యకర్త పాఠశాల అంబాసిడర్లుగా ఉంటా రన్నారు. అనంతరం డెంగీ దినోత్సవ ర్యాలీ నిర్వ హించారు. కాగుపాడు పీహెచ్‌సీ డాక్టరు శ్రావణ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బలక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్లు గంగాధర్, నాగలక్ష్మి, పరమేశ్వరి, గ్రామ సామాజిక ఆరోగ్య అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డెంగీ నివారణకు జాగ్రత్తలు పాటించాలి



అంతర్జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెదపాడు: డెంగీ దోమను వాటి లార్వాను గర్తించి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడిష నల్ డీఎం అండ్ హెచ్‌ఓ డా.రత్నకుమారి తెలి పారు. పెదపాడు మండలంలోని పెదపాడు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వారం డ్రైడే పాటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనంత పాల్, హెల్త్ అసిస్టెంట్స్ బీ రమేష్, పీ సురేష్ ,ఎం పీహెచ్‌ఎస్ రవీంద్ర సీహెచ్‌ఓ రామలక్ష్మి తదిత రలు పాల్గొన్నారు. వట్లూరులో జాతీయ డెంగీ దినో త్సవం సందర్భంగా అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్‌ఓ వీవీఎస్‌టీ కృష్ణారావు హెల్త్ సూపర్‌వైజర్ జీ రవికుమార్ పీహెచ్‌ఎన్ కే నాగమల్లేశ్వరి ఏఎన్‌ఎంలు ఎంపీహెచ్‌ఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

ఏలూరు రూరల్: పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మొదట ప్రాధాన్యత ఇస్తోందని తహ సీల్దార్ బి.సోమశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన చాటపర్రు జగనన్నకాలనీలో నిర్మాణ పనులు పరిశీలించారు. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకుని, అధికారులకు ఆదేశాలి చ్చారు. గ్రామంలో మొత్తం 232 మంది పేదలకు స్థలాలు అందించామన్నారు. ఇందులో 134 మం ది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారని చెప్పారు. మరో 98 మంది ఇంటి పనులు ప్రారం భించారని వివరించారు. లబ్ధిదారులకు ఇసుక, ఐరన్, సిమెంట్ అందిస్తున్నామన్నారు. పూర్తి చేసిన ఇళ్లకు ప్రభు త్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని తెలిపారు.

రహదారిని కమ్మేసిన పొగ



భీమడోలులో రాష్ట్రీయ రహదారిపై పొగ



కొబ్బరి బొండాలు, చెత్త కాలిపోతున్న దృశ్యం

భీమడోలు: భీమడోలు జంక్షన్ సమీపంలోని రహదారి పక్కనే వేసిన చెత్త అంటుకుని రోడ్డంతా పొగ కమ్మేసింది. దీనితో రహదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అసలే భానుని భగభ గలకు ఈ పొగ నుంచి వచ్చే వేడిమితో వాహనదా రులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఎం.నాగులపల్లి పం చాయతీ సిబ్బంది ఇళ్లు, దుకాణాల నుంచి సేకరిం చిన చెత్తను భీమడోలు, ఎం.నాగులపల్లి రహదారి పక్కనే డంప్ చేస్తున్నారు. ఎండ తీవ్రతకు చెత్త అం టుకోవడంతో రహదారి పూర్తిగా పొగతో కమ్ముకుం ది. రోడ్డు పక్కనే ఉన్న చెత్తతో పాటు కొబ్బరి బెం డాలు దగ్ధం కావడంతో తీవ్రమైన వేడి పొగ విస్తరిం చింది. నిత్యం రద్దీగా రహదారిపైకి వ్యాపించిన పొగ, మంట వేడిమికి వాహనదారులు అవస్థలు పడ్డారు. పలువురు నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. పంచాయతీ అధికారులు వ్యర్థాలను తొలగించాలని వాహనదా రులు, ప్రయాణికులు కోరుతున్నారు.

కేంద్రీయ విద్యాలయంలో 11వ తరగతికి దరఖాస్తులు

దెందులూరు: గోపన్నపాలెంలోని కేంద్రీయ విద్యా లయంలో 2023–24 విద్యా సంవత్సరానికి 11వ తరగతిలో (సీబీఎస్‌ఈ) ఎంపీసీ, బైపీసీల్లో దరఖా స్తులు అవగాహనిస్తున్నామని ప్రిన్సిపల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. 10వ తరగతిలో 60 శాతంతో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ 10వ తరగతి మార్కుల జాబితాతో కేంద్రీయ విద్యాలయ కార్యా లయంలో ఈ నెల 25వ తేదిలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

కంటి సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దు



ముప్పర్తిపాడులో కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం: కంటికి సంబంధించిన సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వైద్యులను సంప్ర దించాలని గణపవరం మండలం ముప్పర్తిపాడు సర్పంచ్ కర్రి రాధాలక్ష్మి అన్నారు. మంగళవారం గణపవరం మండలం ముప్పర్తిపాడు గ్రామ సచివా లయం పరిధిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 60 ఏళ్ల నిం డిన అవ్వాతాతలకు వైఎస్సార్ కంటివెలుగు కార్యక్ర మంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారంపై సీహెచ్‌వో జాలాది విల్సన్ వివరించారు. కంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యసహాయం పొం దాలని, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని కనీసం వారానికి మూడు సార్లు ఆకుకూరలు తినాలని సూచించారు. ఈసందర్భంగా 55 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరందరికీ కళ్లజోళ్లు పడినట్లు ఆప్తమాలజిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమం లో సీహెచ్‌వో జాలాది విల్సన్ ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజలంతా సీఎం జగన్ వెంటే

- జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- సీతాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



సీతాపురంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ప్రజలంతా సీఎం జగన్ వెంటే ఉన్నారని, ఆయన్ను మళ్లీ సీఎంగా గెలిపిం చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి, దెం దులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో భాగంగా మంగళవారం పెదవేగి మండలం కొప్పులవారిగూడెం పంచాయతీ సీతాపురంలో ఎమ్మెల్యే పర్య టించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు పూలమాల లతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం లోని ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సమ స్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే మండల కార్యాలయాలు, అధి కారులు, నేతల చుట్టూ తిరగాల్సి వచ్చే దని, అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేద న్నారు. గ్రామవార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా జగనన్న మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో జగనన్నకు ప్రజలందరూ అండగా ఉండి మరోసారి ఆయనను సీఎంగా గెలిపిం చాలని కోరారు. గత ప్రభుత్వ నాయకులు చేతగాని దద్దమ్మలా సంక్షేమం పక్కన పెట్టారని విమర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయన దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. గ్రామంలో కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యేకు మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజ య్‌బాబు, ఎంపీపీ తాతా రమ్యకుమార్. పెదవేగి సొసైటీ చైర్మన్ పెనుమాక వెంకట సుబ్బారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, మండల సచివాలయాల కన్వీ నర్ కేశన సతీష్, సర్పంచ్ చలపాటి మణి సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ కొరసిక గం గారత్నం పుష్పవతి, బలుసు శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తానంకి విష్ణు, ఎంపీటీసీ యర్రా సలోమి వెంకటరత్నం, చలపాటి నాగేశ్వరరావు, బలుసు కిషోర్, వీరంకి సుబ్బారావు, బలుసు రామదాసు, ఎం చిన్ని, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, పార్టీ నాయకులు, కార్యక ర్తలు , అభిమానులు పాల్గొన్నారు.